# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 99
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
జనవరి 06, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## ‘బాసాని’కి ఘన సన్మానం

రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాశ్ ను సోమవారం కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు గడ్డం భాస్కర్, ప్రముఖ రోడ్డు సేఫ్టీ కాంట్రాక్టర్ ఎంఎన్.మూర్తి, శాయంపేట మాజీ సర్పంచ్ కందగట్ల రవి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి పూల బొకేను అందజేశారు.

– వరంగల్ వాయిస్, వరంగల్



2లో..

## మోసం చేసి అధికారంలోకి..

- కాంగ్రెస్ 6 గ్యారంటీలు, 420 హామీలు ఏమాయే
- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- పోలీసుల అరెస్ట్



8లో..

## ఏసీబీకి చిక్కిన సీఐ

- రూ.2లక్షలు తీసుకుంటూ పట్టుబడిన జగదీష్



8లో..

## తప్పులు లేకుండా వివరాల నమోదు చేయండి

- రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్
- కమిషనర్ తో కలిసి ఇందిరమ్మ సర్వే నిర్వహణ తీరు పరిశీలన



వివరాలు2లో..

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్.. ఔట్





- రాష్ట్రంలో మళ్లీ వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే
- అభివృద్ధిని చూడలేక మొసలి కన్నీళ్లు
- ప్రజలు బుద్ధి చెప్పినా మారని తీరు
- మంత్రుల పర్యటనకు అడ్డంకులు కల్పించడంపై ఆగ్రహం
- ఇంచార్జి మంత్రి పొంగులేటి కీలక వాఖ్యలు
- పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్

త్వరలో జరుగనున్న స్థానిక ఎన్నికలతో కేసీఆర్ డోర్ క్లోజ్ అవుతుందని ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే అని అయన ధీమా వ్యక్తం చేశారు. సోమవారం హనుమకొండలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా 50 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు కొబ్బరికాయ కొట్టి, జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఈవీ బస్సుల్లో మంత్రులంతా ప్రయాణించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండలోని హయగ్రీవ చారి గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నేతలపై మండి పడ్డారు. గత పాలకులకు ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారడంలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూడలేక మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలన్న లక్ష్యంతో మంత్రుల పర్యటనకు అడుగడుగునా అడ్డంకులు కల్పించారన్నారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్ లో గృహనిర్మాణ శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రులు పాల్గొన్నారు.

- వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్.. ఔట్



- రాష్ట్రంలో మళ్లీ వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే
- అభివృద్ధిని చూడలేక మొసలి కన్నీళ్లు
- ప్రజలు బుద్ది చెప్పినా మారని తీరు
- మంత్రుల పర్యటనకు అడ్డంకులు కల్పించడంపై ఆగ్రహం
- ఇంచార్జి మంత్రి పొంగులేటి కీలక వాఖ్యలు
- పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్

**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవరెడ్డి, కేఆర్.నాగరాజు, యాశస్విని రెడ్డి, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ.గౌతమ్, హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు పి.ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత పనులు, ఇతర అభివృద్ధి అంశాలపై కూలంకషంగా చర్చించారు. పనులు సమర్థవంతంగా నిర్వహించేందుకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తర్వాత వరంగల్ ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించారన్నారు. హైదరాబాద్ కు సమాంతరంగా వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో అడుగులు వేస్తున్నార్నారు. అందులో అనుగుణంగా సంవత్సరం పూర్తి కాకముందే ఆయన ఇక్కడ రెండు పర్యాయాలు పర్యటించారన్నారు. మొదటిసారి పర్యటన సందర్భంగా చేయాల్సిన అభివృద్ధిపై స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి అభిప్రాయాలను తీసుకొని ఎయిర్ పోర్ట్, వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రిగా తనకు బాధ్యతలు అప్పగించారన్నారు. రెండో సారి వచ్చినప్పుడు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని, ఆరు వేలకు పైగా వరదలాగా నిధులు మంజూరు చేశారని అన్నారు. 2041 మాస్టర్ ప్లాన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. భద్రకాళి చెరువు పూడికతీత, వివిధ అభివృద్ధి, మౌళిక వసతులు కల్పనకు టెండర్లు పిలిచామన్నారు. హైదరాబాదులో మాదిరిగా వరంగల్ లో కూడా ఈ రోజు ఎలక్ట్రికల్ బస్సులను లాంచనంగా ప్రారంభించామన్నారు. సంక్రాంతిలోపు రెండో విడతలో మరికొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. దేశంలో టీజీఆర్టీసీని మోడల్ గా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆ శాఖను మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుకు తీసుకెళ్తున్నారని వివరించారు.

### ఈ ఏడు 4.5 లక్షల ఇండ్లు..

గృహ నిర్మాణశాఖ సంబంధించి 2004 నుంచి 2014 వరకు 25 లక్షల ఇల్లు కట్టించిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామన్న కలలు కల్లలయ్యాయన్నారు. ఇళ్ల నిర్మాణం చేసి మొండిగా వదిలేసిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇండ్లు, ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున మంజూరు చేశామన్నారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో 80 లక్షల ఇళ్లు నిర్మించే లక్ష్యంగా ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న పేదోడి కల నెరవేర్చాలని ధృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తున్నదన్నారు. జనవరి 31 లోగా అత్యంత పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్క పేదవాడు కూడా అభద్రతకు లోను కావద్దని, రాజకీయాలకతీతంగా నిరు పేదలకు అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకొని అర్హులైన వారు సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో ఆఫ్ లైన్ లో దరఖాస్తు కాస్తూ సుకోవాలని, అధికారులు యాప్ లో నమోదు చేస్తారని అన్నారు.

### 1.5 లక్షల ఇళ్లను పూర్తి చేస్తాం..

గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలేసిన 1.5 లక్షల ఇళ్లను పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ప్రజా పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకోగా, ఇంటింటికి సర్వే నిర్వహించి ఇప్పటికే 65 లక్షల మంది వివరాలు ఆప్ ద్వారా సేకరించామని తెలిపారు. గతంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను అర్హులకు కేటాయించి తలుపులు, మరమ్మతులకు అయిన ఖర్చు చెల్లిస్తామన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా 25.65 లక్షల మంది రైతులకు రూ.2202 వేల కోట్లు రుణమాఫీ చేశామన్నారు. రైతు భరోసా విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమిటీ పర్యటించి రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించామని తెలిపారు.

### 26 నుంచి రైతు భరోసా..

భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జనవరి 26వ తేదీ నుంచి వ్యవసాయ యోగ్యత గల భూమికి ప్రతి సంవత్సరం ఎకరాకు రైతు భరోసా క్రింద రూ.12 వేలు అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా భూమిలేని పేద వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు చెల్లిస్తామన్నారు. వరి పండించే రైతులకు భరోసా కల్పించే విషయంలో సన్న వడ్లకు రూ.500 బోనస్ ను ప్రభుత్వం ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో కేవలం 108 వేల రేషన్ కార్డులు మంజూరు చేసి కొన్ని తొలగించిందని అన్నారు. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.

### త్వరలో మూడు వేల ఉద్యోగాలు..: పొన్నం

త్వరలోనే టీజీఆర్టీసీలో మూడు వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు మంత్రి పొన్న ప్రభాకర్ ప్రకటించారు. ప్రభుత్వం వరంగల్ కు 112 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించిందని గుర్తు చేశారు. ఇందులో 50 బస్సులను ఈరోజు ప్రారంభించామన్నారు. సంక్రాంతిలోపు మరో 25 బస్సులను ప్రారంబిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, తద్వారా మహిళలు రూ.4,350 కోట్ల విలువైన ప్రయాణాన్ని ఉచితంగా వినియోగించుకున్నారన్నారు.

### అన్యాయం చేసింది కేటీఆర్..: కొండా

ప్రతిపక్షాలు కావాలనే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత ప్రయాణంలో ఆటో డ్రైవర్లకు అన్యాయం జరిగిందంటూ బీఆర్ఎస్ నేతలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. నిజానికి వారికి అన్యాయం చేసింది కేటీఆర్ అని విమర్శించారు. ఉబెర్ ను తీసుకొచ్చి ఆటో డ్రైవర్లకు ఉపాధిలేకుండా చేసింది ఆయన కాదా ప్రశ్నించారు. నేడు మొసళి కన్నీళ్లు కారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.








## ఘన స్వాగతం..

వరంగల్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సోమవారం హైదరాబాద్ నుంచి చాపర్ లో జిల్లాకు విచ్చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఘన స్వాగతం లభించింది. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హెలిప్యాడ్ వద్ద వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అధికారిక పర్యటన నేపథ్యంలో హనుమకొండకు చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు హనుమకొండ కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్ష సమావేశం సందర్భంగా మంత్రి కొండా సురేఖ జ్ఞాపికను బహూకరించారు.



## మోసం చేసి అధికారంలోకి..

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్ధానాలు చేసి అధికారంలోకి వచ్చిందని, గడిచిన ఏడాది పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని మాజీ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. అన్నదాతకు అండగా.. రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిరసనగా దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కాళోజీకి వినతిపత్రం అందించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు బీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చిందని ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. 6 గ్యారంటీలు, 420 హామీలు ఏమాయే అని ప్రశ్నించారు. ప్రజాపాలన అంటూ ప్రతీకార పాలన సాగిస్తున్నారన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్ ప్రకటించి నేడు కోత విధించి, రైతులను మోసం చేశారన్నారు. మహిళలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి తప్ప మిగితా మహిళలకు రూ.2,500 నగదు, తులం బంగారం, గ్యాస్ సబ్సిడీ, విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వలేదన్నారు. రైతుల తరపున మాట్లాడుతున్నందుకే అక్రమ అరెస్ట్లు చేస్తున్నారన్నారు. ఒక ప్రజాప్రతినిధిని అని కూడా చూడకుండా అత్యంత పాశవికంగా అరెస్ట్ చేశారన్నారు. పార్టీ శ్రేణులపై లాఠీ చార్జి చేయడం దురదృష్టకరమన్నారు. పలు పోలీస్ స్టేషన్లు తిప్పుతూ పైశాచిక ఆనందం పొందారన్నారు. వరంగల్ లో కాంగ్రెస్ ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను అమలు చేసే వరకు పోరాడుతామన్నారు. అరెస్టులతో పోరాటం ఆగదన్నారు. మా నాయకులు కేటీఆర్, హరీష్ రావును అరెస్ట్ చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

# ముఖేష్ చంద్రకర్ హత్యను ఖండిస్తున్నాం

◆ టీయూడబ్ల్యూజే హెచ్-143 జిల్లా కన్వీనర్ గుట్టయ్య



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ కు చెందిన ఎన్‌డీటీవీ జర్నలిస్ట్ గా పనిచేసిన ముఖేష్ చంద్రకర్ హత్యను టీయూడబ్ల్యూజే హెచ్–143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య తీవ్రంగా ఖండించారు. ముఖేష్ చంద్రకర్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుట్టయ్య మాట్లాడుతూ బీజాపూర్ కు చెందిన యువ, అంకితభావం కలిగిన జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ హత్య చాలా బాధాకరం, హృదయ విదారకంగా ఉంది. ముఖేష్ నిష్క్రమణ జర్నలిజం వర్గాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని, సమాజానికి తీరని లోటన్నారు. ఈ హత్య హేయమైనదని, పిరికిపంద చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖేష్ నడిపే "బస్తర్ జంక్షన్" అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా బస్తర్ ప్రాంతంలోని సమస్యలను వెలికి తీసే క్రమంలో జరుగుతున్న అవినీతిపై అనేక కథనాలను వెలుగులోకి తేవడంతో.. అవినీతిపరులైన కాంట్రాక్టర్లు ముఖేష్ ను హత్య చేశారని, ప్రజాస్వామిక దేశంలో ఇలాంటి హత్యలను తీవ్రంగా ఖండించాలని కోరారు. జర్నలిస్టులకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని, ఈ దుర్ఘటనకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్–143 అర్బన్ అధ్యక్షుడు హనుమాండ్ల రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఇరుకుల కిరణ్ కుమార్, రాసూరి లక్ష్మయ్య, అమ్మటి వెంకన్న, సహాయ కార్యదర్శి బండ రాజ్ కుమార్, సభ్యులు మాలోత్ సీతారాం నాయక్, ఎండీ.యాకూబ్, ఆకుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు జిల్లా విద్యార్థులు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబ్ నగర్ జిల్లాలోని జడ్చర్ల పోలేపల్లి సెజ్ లో నేటి నుంచి 9వ తేదీ వరకు జరగబోయే రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొనుటకు జిల్లాస్థాయిలో విజేతలైన 8 ఇన్ స్పైర్ ప్రాజెక్ట్స్ సంబంధించిన విద్యార్థులు, రాష్ట్ర బాల వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలైన 13 ఎగ్జిబిట్లకు సంబంధించిన విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయులు మొత్తం 37మంది రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొనుటకు సోమవారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణం నుంచి బయలుదేరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మీ మీ ఎగ్జిబిట్లను చక్కగా ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో కూడా విజేతలు కావాలని తెలియజేస్తూ జెండా ఊపి విద్యార్థుల బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విజేతలైన మీరందరూ కూడా రాష్ట్రస్థాయిలో కూడా మహబూబాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా సైన్స్ ఆఫీసర్ బి.అప్పారావు, హెడ్మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చిరాం, ప్రధానోపాధ్యాయులు సంక బద్రి నారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలి

రాస్తారోకోలో బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



**వరంగల్ వాయిస్, గణపురం :** రైతు భరోసా ఎకరానికి రూపాయలు 15000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై సోమవారం బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. రాష్ట్ర బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రైతు భరోసా ఎకరానికి రూ.15000 ఇస్తానని హామీ ఇచ్చి రూ.12000 ప్రకటించి మాట తప్పడంపై బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని, సంపూర్ణ రుణమాఫీ చేయాలని, వరంగల్ డిక్లరేషన్ లో ప్రకటించిన రైతు భరోసా రూ.15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాస్తారోకోలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎం.కరుణాకర్ రెడ్డి, నాయకులు పి.లక్ష్మి నరసింహారావు, పూర్ణచందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, మధుసూదన్ రావు, డాక్టర్ జనయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోలీసులు వారిని అరెస్టు చేసి సొంత పూచీ కత్తిపై విడిచిపెట్టారు.

# ఎన్.హెచ్.ఎం క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్–2025 ను సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ లో గత 25 ఏళ్లుగా దాదాపు 17 వేల మంది ఉద్యోగులు వివిధ కేటగిరిలలో కాంట్రాక్టు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నడుస్తున్నటువంటి ఈ స్కీం ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయకుండా ప్రభుత్వాలు గతంలో తీవ్ర అన్యాయాన్ని చేశాయని విమర్శించారు. వీరికి 2016 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్.హెచ్.ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్.హెచ్.ఎం కాంట్రాక్టు సిబ్బందికి జరిగిన అన్యాయంపై గతంలో అనేక పోరాటాలు నిర్వహించటం ద్వారా వారి సమస్యల పరిష్కారానికి ఒక కమిటీ వేసి సమస్యలను పరిష్కరిస్తామని గతంలో ఉన్నటువంటి అధికారులు తెలియజేశారన్నారు. ప్రస్తుతం నూతనంగా వచ్చినటువంటి ఎన్.హెచ్.ఎం. స్కీమ్ డైరెక్టర్ వారి సమస్యలపై దృష్టి సారించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శి గంగారబోయిన జ్యోతి, కవిత రాష్ట్ర నాయకులు నరసింహ, సుమన్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఏఐటీయూసీ అనుబంధం ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సారంగుల బాల సుబ్రహ్మణ్యంను నియమిస్తూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర ప్రధాన ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఏఐటీయూసీ కౌన్సిల్ మెంబర్, ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన రామ రాజేష్ ఖన్నాకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియశారు.

## లక్ష్మీపురం గ్రామ పంచాయతీ రూపురేఖలు మారుస్తా..

ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** నెల్లికుదురు మండల కేంద్రం లోని లక్ష్మీపురం గ్రామపంచాయతీలో సోమవారం మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్, గ్యారెంటీ స్కీం పథకం ద్వారా 20 లక్షల రూపాయల నిధులతో నాలుగు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో లక్ష్మీపురం గ్రామపంచాయతీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. కాబట్టి, రాబోయే స్థానిక ఎన్నికలలో లక్ష్మీపురం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించండి.. లక్ష్మీపురం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసిచూపిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రామిరెడ్డి, జిల్లా నాయకులు దుపటి వినయ్ గౌడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మంగీలాల్, బుర్ర గోవర్ధన్ గౌడ్, నాగన్న, ప్రభాకర్, గ్రామస్తులు గూగులోత్ సురేష్, భూక్యా భీమా నాయక్, పెద్ద భీక్యా, చిన్న బిక్యా, కిషన్,వేణు, మహేష్, కార్యకర్తలు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్య స్థాపనే లక్ష్యం

డీఎస్పీ మండల అధ్యక్షుడు ప్రతాప్



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో అణగారిన వర్గాలకు రాజ్యాధికారం అప్పగించే దిశగా ధర్మ సమాజ్ పార్టీ పనిచేస్తుందని ఆ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు కోడేపాక ప్రతాప్ తెలిపారు. డీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యుడు రత్నాకర్, జిల్లా అధ్యక్షుడు మంద రమేష్ ఆధ్వర్యంలో నడికూడ మండల కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా కోడేపాక ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా బుస్స తిరుపతి, ఉపాధ్యక్షులుగా మేకల ప్రవీణ్, కార్యదర్శిగా దొగ్గేల తిరుపతి, కోశాధికారిగా బోల్లె క్రాంతి రాజ్, కమిటీ సభ్యులుగా శనిగరపు అభిలాష్, బొట్ల శ్రీనులను నియమించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ కు, జిల్లా నాయకులకు ప్రతాప్ కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో పార్టీ విస్తరణ కోసం అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

4 WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, జనవరి 06, 2025

## ఊరు ఒకచోట.. బోర్డు మరోచోట



**వరంగల్ వాయిస్, గణపురం :** కొత్తపల్లి గ్రామం ఒకచోట ఉండగా దాని బోర్డు వేరే చోట ఉంది. అది అక్కడి నుండి ఎలా మారిందో తెలియదు. పరకాల-గణపురం-ములుగు ప్రధాన రహదారిలో గణపురం గ్రామపంచాయతీ పరిధిలో గణపురానికి కొత్తపల్లి ఉప కేంద్రంగా ఉంది. అయితే సాధారణంగా గ్రామం పేరు గల బోర్డును గ్రామం ఆరంభంలో గాని గ్రామం దారిలో గాని ఉంటుంది. అయితే ఈ గ్రామం బోర్డు గ్రామం ఆరంభంలో గానీ గ్రామం దారిలో గాని లేదు. గణపురం పరిధిలో ఉంది. దీంతో వాహనాలదారులు పలువురు బోర్డు ఉన్న చోటునే కొత్తపల్లి గ్రామంలో భావిస్తూ వాహనాలను నిలుపుతున్నారు. ఆర్ అండ్ బీ వారు ఇది ఎందుకు గ్రహించడం లేదో తెలియడం లేదు? ఇప్పటికైనా కొత్తపల్లి బోర్డును ప్రస్తుతం ఉన్న చోటు నుంచి మార్చి కొత్తపల్లి దారిలో ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం




**వరంగల్ వాయిస్, దామెర :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, హనుమకొండ జిల్లా దామెర మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుర్శెట్టి భిక్షపతి అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులకు ఎకరానికి 12,000 ఇస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఆర్థికంగా రైతును బాలోపేతం చేయడానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను సైతం రానున్న కాలంలో పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహబూబాబాద్ జిల్లాకు రెండు నేషనల్ అవార్డులు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లాకు రెండు సావిత్రి బాయి పూలే ఎక్స్ లెన్స్ నేషనల్ అవార్డులు వరించాయి. హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దండోరా ఉద్యమంలో పనిచేస్తున్న ఎంఎస్పీ మానుకోట మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండీ రజియా, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుకలకు హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఈ అవార్డులను అందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ తమ సేవా కార్యక్రమాలు గుర్తించిన హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దైద వెంకన్న దంపతులకు, నేడు తమకు ఇంత గుర్తింపు తెచ్చిన మా ఉద్యమ గురువు, ఎంఎస్పీ జాతీయ నాయకులు గుగ్గిళ్ల పీరయ్య మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

## రావుల రవిచందర్ రెడ్డికి మాజీ ఎంపీ కవిత పరామర్శ




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కేసముద్రం మండలం తాళ్ళపూసపల్లికి చెందిన జిల్లా బీఆర్ఎస్ నాయకుడు రావుల రవిచందర్ రెడ్డి ఇటీవల మోకాలు శస్త్ర చికిత్స చేయించుకుని హైదరాబాద్ వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో మహబూబాబాద్ మాజీ ఎంపీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత సోమవారం వారి స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారిని పరామర్శించారు. ఆమె వెంట తాళ్లపూసపల్లి, సర్వాపురం గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# 'నేనే రాజు.. నేనే మంత్రి'..?

- అంతా నా కనుసన్నల్లో జరగాల్సిందే..
- అధికార పార్టీ నేత చెప్పిందే వేదమక్కడ!
- దమ్మన్నపేట గ్రామ కాంగ్రెస్ నాయకుడి పెత్తనం..





**వరంగల్ వాయిస్, దామెర :** మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఓ కాంగ్రెస్ నేత "నేనే రాజు.. నేనే మంత్రి "అనే రీతిలో వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు అధికార పార్టీ నేత తన కనుసన్నల్లోనే వ్యవహారాలన్నీ జరగాలని హుకూం జారీ చేస్తున్నట్లు ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ప్రభుత్వ స్కీములు లబ్ధిదారులకు అందించే విషయంలో తనకు చెప్పకుండా ఏదీ జరగదనే రీతిలో అధికారులను సైతం హెచ్చరిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామంలో పంచాయితీలు చేస్తూ... వాటిని కాలయాపన చేస్తూ.. వారు ఇచ్చే డిపాజిట్ ను సైతం తన జేబులోనే దాచుకుంటున్నట్టు వినికిడి. దీంతో గ్రామస్తులు సతమతమవుతూ ఇబ్బంది పడుతున్నట్టుగా కొందరు అభిప్రాయపడుతున్నారు.

### ఎమ్మెల్యే రేవూరికి తలపోటు..

ఆ కాంగ్రెస్ నాయకుడి వ్యవహార సరళి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి సైతం తలపోటుగా మారి.. పార్టీకి చెడ్డపేరు తీసుకువచ్చే విధంగా ఉందని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. సదరు వ్యక్తి తాను చెప్పిందే వేదం అనే రీతిలో వ్యవహరించడం, ఊరి ప్రజలు, అధికారులపైన పెత్తనం చలాయించడం సరికాదని ప్రజలు అంటున్నారు. సదరు నేత వ్యవహార సరళితో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి మైనస్ అవడంతో పాటు దెబ్బ పడే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి దృష్టి సారించాలని జనం కోరుతున్నారు.

## రంయ్యాల శ్రీధరాచార్యులకు అవార్డు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** హోప్ స్వచ్ఛంద సేవా సమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాజ గానసభలో సావిత్రీ బాయి పూలే 194వ జయంతి వేడుకలో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలోని వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి సావిత్రీ పూలే ఎక్స్ లెన్స్ నేషనల్ అవార్డులు ప్రదానం చేసి సత్కరించింది. వరంగల్ నగరానికి చెందిన వ్యాఖ్యాత, గాయకులు, ఉపాధ్యాయులు డాక్టర్ రంయ్యాల శ్రీధరాచార్యులను సాంస్కృతిక, విద్యా, సామాజిక రంగాలలో సేవలు అందచేసినందుకు గాను సావిత్రీ బాయి పులే ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం చేసి సత్కరించింది. ఈ కార్యక్రమంలో అతిథులుగా కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, తెలంగాణ ఫిలిం చాంబర్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్, సినీ నటులు మాణిక్ రావు, సరస్వతి ఉపాసకులు జ్యోతిష్య రత్న దైవజ్ఞ శర్మ, కార్యక్రమ నిర్వాహకులు దైద అనిత వెంకన్న, తదితరులు శ్రీధరాచార్యులను అవార్డుతో సత్కరించారు. ఇంతకుముందు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం-2023తో పాటు నారా చంద్ర బాబునాయుడు, అక్కినేని నాగేశ్వర రావు, డాక్టర్ సి నారాయణ రెడ్డి, హీరో సుమన్, కోదండరాం చేతుల మీదుగా అవార్డులు సత్కారాలు పొందిన శ్రీధరాచార్యులను రెండు వందలకు పైగా సంస్థలు సన్మానించాయి. గుజరాత్ లోని సూరత్ లో, కర్ణాటకలోని బెంగళూరు, మహారాష్ట్ర, ఢిల్లీ తదితర ప్రాంతాలలోని తెలుగు వారిని తన మాటతో పాటతో అలరించారు.

## మిరప పంట క్షేత్ర ప్రదర్శన



**వరంగల్ వాయిస్, నడికూడ :** హెన్సిస్ట్ సీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బాల సంకర జాతి మిరప విత్తన పంట క్షేత్ర ప్రదర్శనను హనుమకొండ జిల్లా నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో పోషాల సదయ్య మిరప పంట క్షేత్రంలో కంపెనీ ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టగా వేలాది మంది రైతులు బాలమిరప పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా కంపెనీ బిజినెస్ మేనేజర్ రామచంద్రారెడ్డి రైతులతో మాట్లాడుతూ బాల మిరప విత్తనం వేయడం ద్వారా పంటలో వైరస్, బొబ్బరిని తట్టుకునే శక్తి ఉండి తద్వారా ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి పొందవచ్చని చివరి కొమ్మ వరకు కాయలు ఉండడం బాలమిరప విత్తనానికి ప్రత్యేకత అని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వంశీ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ డిస్ట్రిబ్యూటర్స్ నవాయి రవి, శ్రీనివాస్, డీలర్ పరకాల జైకిసాన్ అగ్రిమాల్ మల్లారెడ్డి, కంపెనీ ప్రతినిధులు వినయ్, హరికృష్ణ, మధు, కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

# తిరుమలలో అఖండ హరి నామ సంకీర్తన

**వరంగల్ వాయిస్, శాయంపేట :** హిందూ ధర్మ ప్రచార పరిషత్ టీటీడీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ నిర్వహణ అధికారి శ్రీ రామ్ రెడ్డి కృష్ణమూర్తి సారధ్యంతో శ్రీ రామదాసు భజన మండలి తెలుగు రాష్ట్ర శాఖల అధ్యక్షుడు సిద్దేశ్వర స్వామి ఆధ్వర్యంలో శ్రీ రామదాసు భజన మండలి భక్తులు హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గ్రామం ప్రగతి సింగారం తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరి నామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నారు. భజన బృందం అధ్యక్షులు సాంబరెడ్డి, శ్రీ రామదాసు భజన మండలి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాందాడి రాజు, శ్రీ రామదాసు భజన మండలి






వరంగల్ జిల్లా అధ్యక్షుడు కుంభ అశోక్ కుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామదాసు భజన మండలి ప్రగతి సింగారం భజన బృందానికి గురువు సంతోష్ బాబు, భజన సభ్యులు సృజన, సంధ్య, పద్మ, అరుణ దేవి, సుమతి, సుకన్య, రాజశ్రీ, అనురాధ, స్పందన సాయి రవళి, స్నేహ, వేణుగోపాల్, చంద్ర కుమార్, లక్ష్మణ్ సదానందం, రాజు, భజన మండలి సభ్యులు, సభ్యులు అందరూ కలిసి తిరుమలలో అఖండ హరినామ సంకీర్తన భజన, భక్తి గీతాలతో శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత భజన కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టొప్పో, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత శాఖల వారికి పంపి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సోమవారం వివిధ సమస్యలపై ఈ క్రింది విధంగా కొంతమంది దరఖాస్తు చేసుకున్నారు. గూడూరు మండలం, చిన్నఎల్లాపురం గ్రామానికి చెందిన కొల్లూరి, మల్లయ్య, తుమ్మల మకయ్యలు గతంలో ప్రభుత్వం నుంచి మంజూరైన ఇల్లు నిర్మించుకున్నామని, అందుకు సంబంధించిన బిల్లు మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. తొర్రూరు మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన మందుల సుగుణమ్మ, తనకు ఇందిరమ్మ ఇల్లు, ఉచిత గ్యాస్ కలెక్షన్ మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం (99) దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఓ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ పీడీ మధుసూదన రాజు, జడ్పీ సీఈఓ పురుషోత్తం, బీసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, సీపీవో సుబ్బారావు, డీహెచ్ఓ మరియన్న, గ్రౌండ్ వాటర్ అధికారి వేముల సురేష్, డీఏఓ విజయ నిర్మల, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ధర్నా



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పిలుపు మేరకు రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి నిరసనగా రఘునాథపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్, మండల కోర్డినేటర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, నియోజకవర్గ కోర్డినేటర్ గవ్వని నాగేశ్వర్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు కొర్ర రాజేందర్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముక్క పరశురాములు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ గౌస్, పీఏసీఎస్ డైరెక్టర్ జిట్టె వీరస్వామి, గ్రామ అధ్యక్షులు గుండె జోసెఫ్, గాదె కుమార్, బండి కుమార్, సట్ల తిరుపతి, నరేందర్ రెడ్డి, మోహన్ రావు, పల్నాటి రాజయ్య, ఎడ్ల బాలరాజు, బాల్నే పరశురామ్, రోహిత్, కందుకూరి బాబు, రాంగుండం ఉమేష్, ఎండీ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో దిలీప్ మృతికి సంతాపం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ జర్నలిజం మూడవ సంవత్సరం చదువుతున్న దిలీప్ విద్యార్థి ఇటీవల తన స్వగృహం ఏనుగల్లులో కరెంటు షాక్ తో మృతి చెందారు. ఈయన మృతికి సంతాపం తెలియజేస్తూ సోమవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, డాక్టర్ రమేష్ దిలీప్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా అధ్యాపకులు, కళాశాల బోధనేతర సిబ్బంది, విద్యార్థులు దిలీప్ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు.

## మహిళ మృతదేహం కలకలం

**పుర్రె, ఎముకలు లభ్యం**




**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండలంలోని మర్రిపల్లిగూడెం గ్రామం శివారు ఎలిమి ఐలయ్య వ్యవసాయ భూమి వద్ద ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉందని సమాచారం రావటంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి చూడగా మృతదేహం ఆనవాళ్లు పుర్రె, నల్లనిజుట్టు, ఎముకలు, లేత పసుపు రంగు చీర, ఆకుపచ్చ రంగు జాకెట్, నీలం రంగు లంగా కనిపించాయి. ఈ సమాచారంపై పంచాయతీ సెక్రటరీ మరుపాక ఆహారత్ ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. సంఘటన స్థలాన్ని కాజీపేట ఏసీపీ తిరుమల్ సందర్శించి కమలాపూర్ సీఐ ఈ.హరికృష్ణకు తగు సూచనలు చేశారు.



# కొత్త వైరస్ ముప్పు ముంచుకొస్తోంది

**➲ ప్రజలంతా జాగ్రత్తలు పాటించండి**

**➲ బీసీ నేత శంతన్ రామరాజు**



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కొత్త వైరస్ ముప్పు ముంచుకొస్తోందని, జాగ్రత్తలు పాటించండని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ఒక ప్రకటన ద్వారా ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచాన్ని స్మశానంలా మార్చిన కోవిడ్ మహమ్మారి కంటే ప్రమాదకరమైన చైనా HMPV వైరస్ తన ప్రయాణాన్ని మొదలుపెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా కంటే అత్యంత ప్రమాదకరమైన వైరస్ గా భారత వైద్య పరిశోధన మండలి ఐసీఎంఆర్ తెలిపిందన్నారు. కరోనా కల్లోలంతో లక్షల్లో ప్రాణనష్టం జరిగి, ఆర్థికంగా, అభివృద్ధి పరంగా దేశం కుదేలైన విషయం తెలిసిందే అన్నారు. షేక్ హ్యాండ్లకు హ్యాండిచ్చి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా ఫలితం ఉంటుందన్నారు. ముమ్ముందు తెలంగాణ వైద్యశాఖ అందించే సూచనలు, సలహాలు పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత ఇరవై నాలుగు గంటల్లో ముగ్గురు చిన్నారులకు ఈవైరస్ సోకడం భయభ్రాంతులకు గురిచేస్తోందన్నారు. ఈ వైరస్ శ్వాసకోశ వ్యవస్థపై దాడి చేస్తుందన్నారు. పిల్లలపై తీవ్రప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే ఈవైరస్ చైనాలో ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయని అంతర్జాతీయ మీడియా సంస్థలు, సోషల్ మీడియాలో కోడై కూస్తోందని తెలిపారు. చైనా అంటేనే రహస్యమని అక్కడే జరిగినా బాహ్య ప్రపంచానికి తెలియకుండా జింపింగ్ సర్కార్ అబద్ధపు పరదా పరిచిందని మండిపడ్డారు. ఏదేమైనా కొత్త వైరస్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## ప్రవీణ్ కుమార్ కు బెస్ట్ సోషల్ వర్కర్ నేషనల్ అవార్డు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** కవి, రచయిత, సోషల్ ఆక్టివిస్ట్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారిగా పనిచేస్తున్న సౌరం ప్రవీణ్ కుమార్ (కళాశ్రీ ప్రవీణ్) బెస్ట్ సోషల్ వర్కర్ నేషనల్ అవార్డ్ అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 7వ కాన్ఫరెన్స్ ఆదివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధా కృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. సంగెం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ రెండున్నర దశాబ్దాలుగా సోషల్ ఆక్టివిస్ట్ గా, కవిగా, రచయితగా, గాయకుడిగా, వ్యాఖ్యాతగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బహుజన సాహిత్య అకాడమీ ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు స్వచ్ఛంద సంస్థలకు అవార్డు అందజేస్తున్నారు. కాగా, ప్రముఖ సినీ గేయ రచయిత, కవి మౌనశ్రీ మల్లిక్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న సాహిత్య సామాజిక సాంస్కృతిక సేవలను గుర్తించి తన పేరును బహుజన సాహిత్య అకాడమీ వారికి నామినేట్ చేయగా, పరిశీలించిన కమిటీ తనకు ఈ అవార్డు అందజేసినట్లు ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్ రెగ్యులర్ వాకర్స్ అసోసియేషన్ వెలువరించిన ఆంగ్ల సంవత్సర నూతన క్యాలెండర్ ను సీనియర్ జర్నలిస్టు పీవీ.మదన్ మోహన్ సోమవారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్రజలకు క్యాలెండర్ ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో మన ఫోన్లలో సంవత్సరం, తేదీ, వారం నిక్షిప్తమైనప్పటి మనకు సంబంధించిన అనేక అంశాలకు సంబంధించిన సమాచారం క్యాలెండర్ అందిస్తుందని తెలిపారు. రెగ్యులర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిని రవికుమార్ మాట్లాడుతూ క్యాలెండర్ ద్వారా నిత్య కార్యక్రమాలను వాకర్స్ కొరకు అందించేందుకు 2025 క్యాలెండర్ తెలుగులో రూపొందించామని తెలిపారు. ఇందులో పండుగలు, తిథి వార నక్షత్రాలతో కూడిన సమాచారం పొందుపరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ గార్డెన్ రెగ్యులర్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ట్రెజరర్ కుమారస్వామి, ఉపాధ్యక్షులు ప్రసూన రెడ్డి, ఈసీ మెంబర్స్ ప్రసన్న లక్ష్మి, వాణి ప్రవంతి, పబ్లిక్ గార్డెన్ వాకర్స్ పెద్దలు, విజయ్ కుమార్, రాజ్ కుమార్, తమ్మ వెంకట్, తదితరులు పాల్గొన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం వాకర్స్ సభ్యులకు క్యాలెండర్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని వెలికట్ట ఎస్సీ కొత్త కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బంధు శాంతమ్మ, బంధు ముత్తమ్మ కుటుంబాలను మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఓదార్చారు. పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, వెలికట్టె గ్రామ ఇంచార్జి మాలోతు సునీత రాజేందర్ బాధిత కుటుంబాలకు రూ.5000 ఇవ్వడం జరిగింది. కాబట్టి, వెలికట్టె గ్రామ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, ఉపాధ్యక్షులు కనుకుట్ల కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బంద్ సంజీవ, మహిళా అధ్యక్షురాలు దీకొండ రాధిక, వెలికట్టె గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్లకొండ వెంకట సాయిలు, బందు వెంకన్న, కొమ్ము యాకయ్య, అన్నపురం వెంకన్న, భోగ కమలాకర్, దీకొండ సుధాకర్, మాలోతు యాకూబ్, బందు కిషోర్, బందు రాహుల్, బందు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి పరుగులు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు భరోసా ప్రకటన పై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా రూ. 12 వేలు భూమిలేని నిరుపేదలకు రూ.12 వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రైతు భరోసా కార్యక్రమాన్ని ఈ నెలలోనే అమలు చేయనున్నామని, బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చడంతో ఆ అప్పులకు వడ్డీ కట్టుకుంటూ సంక్షేమాన్ని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు డాక్టర్ మురళీ నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలి

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశశ్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటన చేసిన సంవత్సరానికి రైతు భరోసా రూ.12000, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు ఇవ్వాలని, భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి రూ.12000 ఇస్తామని ప్రకటన చేసినందున పాలాభిషేకం కార్యక్రమం ఉన్నందున పార్టీ శ్రేణులు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ పిలుపునిచ్చారు. అలాగే ఎమ్మెల్యే 11 గంటలకు ఎంపీడీవో ఆఫీసు వద్ద ఇందిరమ్మ మోడల్ ఇల్లు విష్కరణ, ఎంపీడీవో ఆఫీసులో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తొర్రూరు మండల, పట్టణ ముఖ్య నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరనీ సోమ రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## శ్రీలతకు డాక్టరేట్



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ విభాగ పరిశోధకురాలు కే. శ్రీలతకు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ కే. శ్రీలత "DESIGN SYNTHESIS & EVALUATION OF NEW HETERO CYCLICS AS ANTI-MYCOBACTERIAL AGENTS"అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య జి. అచ్చయ్య పర్యవేక్షణలో పూర్తి చేశారు. నట్సుల్లాపూర్ గ్రామం, కరీంనగర్ జిల్లాకు చెందిన డాక్టర్ కే. శ్రీలత ప్రస్తుతం, పంజాబ్ లో నోయిడాలోని టెక్నాలజీ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఫ్లూయిడ్ అండ్ కంపెనీ లో సీనియర్ రీసెర్చ్ అసోసియేట్ గా పని చేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ కే. శ్రీలతను అభినందించారు.

## ఫార్మసీ విభాగంలో స్వర్ణలతకు డాక్టరేట్



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ విభాగ పరిశోధకురాలు స్వర్ణలత కత్తేరశాలకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ స్వర్ణలత కత్తేరశాల "DESIGN, SYNTHESIS OF NEW HETEROCYCLIC COMPOUNDS FOR ANTICANCER ACTIVITY"అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య గాదె సమ్మయ్య పర్యవేక్షణలో పూర్తి చేశారు. వంచనగిరి గ్రామం, గీసుగొండ మండలం, వరంగల్ జిల్లాకు చెందిన డాక్టర్ స్వర్ణలత కత్తేరశాల ప్రస్తుతం హనుమకొండలోని వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ స్వర్ణలత కత్తేరశాలను అభినందించారు.

# 8న బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభ

➲ ఆరేగంటి నాగరాజు గౌడ్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ అంబేద్కర్ విగ్రహం సెంటర్ నందు బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బీసీ విద్యార్థుల సమర శంఖారావం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా వచ్చిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరేగంటి నాగరాజు మాట్లాడుతూ బీసీ విద్యార్థుల సమర శంఖారావం జనవరి 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వేలాది మంది విద్యార్థుల సమక్షంలో బహిరంగ సభ ఉంటుందన్నారు. కాబట్టి, బీసీ విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న కూడా గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సుమారు రూ.7500 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుంది. తక్షణమే ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ విడుదల చేయాలని, అదే విధంగా బీసీ విద్యార్థులకు 10,000 ర్యాంకు నిబంధనను ఎత్తివేసి ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల వలె మొత్తం ఫీజు ప్రభుత్వమే భరించాలని, ఫీజులు, స్కాలర్ షిప్ లు, మెస్ చార్జీల నిధులు ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేయాలని, కామన్ ఫీజును పెంచాలన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలలో కూడా



సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలని, అదేవిధంగా మహాత్మ జ్యోతిరావు పూలే విదేశీ విద్య ఓవర్సీస్ స్కాలర్షిప్ మంజూరు సంఖ్యను పెంచాలని, బీసీ గురుకులాలకు, ఫ్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లకు సొంతభవనాలు నిర్మించాలని, గురుకులాల్లో మరియు సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్ర రాజధాని హైదరాబాదులో 10 ఎకరాల్లో పూలే నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఈ ప్రధాన డిమాండ్లతోని బీసీ విద్యార్థుల సమర శంఖారావం పూరించబడుతుందని తెలిపారు. బీసీ విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తులో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సుమన్ రాజ్, ఉపాధ్యక్షులు గణేష్, ప్రచార కార్యదర్శి వేణుగోపాల్, కార్యవర్గ సభ్యులు శ్రీ సాయి, సురేష్, గణేష్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## టీపీయూఎస్ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ




**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ -2025 టేబుల్ క్యాలెండర్ ను సోమవారం టీపీయూఎస్ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ లో, రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రంలోని పేద పద్మశాలి విద్యార్థులకు, పేద పద్మశాలీలకు ఆర్థిక సహకారం అందించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని, వారి వారి పరిధిలో సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు . ఇటీవల రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఎన్నికలలో మెజారిటీతో గెలిచిన ఎల్. నీరజాక్షిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరందాసు యాదగిరి, సంస్థాగత కార్యదర్శి శిరందాసు యాదగిరేందర్, ఉపాధ్యక్షులు గుండు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కడవేరు లక్ష్మీపతి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శిరందాసు కృష్ణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉషకోయల రాజేందర్, తిరుమల విజయలక్ష్మి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బాసబత్తిని రాజేశం, ఆర్గనైజింగ్ సెక్రటరీ మూఠ వెంకటేష్, పులిపాటి భాస్కర్, మెదక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జట్ల భాస్కర్ హైదరాబాద్ జిల్లా విశ్రాంత అధ్యక్షులు వడ్డేపల్లి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## నష్టం కలిగించిన రైతుపై చర్యలు తీసుకోవాలి

### పోలీస్ స్టేషన్ లో బాధిత రైతు ఫిర్యాదు

**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** భూమిలో వేసిన పైప్ లైన్ తొలగించాలని ఓ రైతు మరో రైతు విద్యుత్తు కలెక్షన్ కట్ చేయడంతో సాగుచేసిన పొగాకు ఎండుతున్న సంఘటన మండలంలోని జాపరగూడెం లో చోటుచేసుకుంది. ఈ మేరకు విద్యుత్తు కలెక్షన్ కట్ చేసిన రైతుపై బాధిత రైతు సోమవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. బాధిత రైతు పులిగిల్ల అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులోని అశ్వరావుపల్లి కెనాల్ లో మోటర్ వేసుకొని తన వ్యవసాయ భూమిలోకి భహిరగోని శ్రీను భూమిలోని నుంచి పైపులైను వేసుకున్నారు. శీను బావి వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్ నుంచి అంజయ్య డీడీ చెల్లించి కలెక్షన్ తీసుకున్నాడు. అందుకు సదరు రైతు ట్రాన్స్ ఫార్మర్ ఖర్చుల కింద రూ. 20వేలు తీసుకున్నాడు. ఆ రైతుకు పైపులైన్ వేసుకున్నందుకు మరో 20000 అప్పజెప్పాడు. కొన్నాళ్లుగా అంజయ్య సదరు రైతు మధ్య వివాదం నెలకొంది. దీంతో వారం రోజుల క్రితం తన భూమిలోని పైపులైను తీసివేయాలని, ట్రాన్స్ ఫార్మర్ నుంచి కనెక్షన్ తొలగించాడు. దీంతో తనకు నష్టం కలిగించిన రైతు శ్రీనుపై తగు చర్యలు తీసుకోవాలని అంజయ్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.



## కార్మిక భవనాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి


**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ లక్ష్మీపురంలోని అజంజాహి మిల్ కార్మిక భవన స్థలంలో అజంజాహి మిల్ కార్మిక భవన స్థల పరిరక్షణ కమిటీ ప్లెక్సీ, ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ కూల్చివేసిన స్థలంలో నూతన భవనమును నిర్మించాలని సోమవారం డిమాండ్ చేశారు. కమర్షియల్ కాంప్లెక్స్ కు ఇచ్చిన పర్మిషన్ను రద్దు చేయాలని, కార్మిక భవనాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి "మా నాన్న" అజంజాహి మిల్ కార్మికుడు" గ్రూప్ కన్వీనర్ ఆకెన వెంకటేశ్వర్లు, చెరువుల పరిరక్షణ సొసైటీ అధ్యక్షుడు పెరుమాళ్ల లక్ష్మణ్ , కాశిబుగ్గ జేఏసీ కన్వీనర్ డాక్టర్ కొణతం కృష్ణ, ఐఎఫ్ టీ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, మాజీ మేయర్ టి.రాజేశ్వరరావు, వరంగల్ ప్రింటర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మాటేటి అశోక్ కుమార్, కార్మికులు, అజాంజాహి మిల్ కార్మిక కుటుంబ సభ్యులు గంజి సాంబయ్య, చిమ్మని గోపి, గంగుల ప్రణయ్ చందు, గూడూరు కృష్ణ, నున్న అప్పారావు, సిరబోయిన రాజు, బజ్జూరి వీరేశం, ఎన్. వెంకటస్వామి, పిట్టల ఉపేందర్, మామిడి ఈశ్వరయ్య, గడ్డం సత్యనారాయణ, జంగం రాజనర్సు, కొంతం రాజేందర్,



కూచన రమేష్, కుసుమ సారంగపాణి, దూడం అనిల్, గాంధీనగర్ మహేందర్, గోనె రామచందర్, అడ్వకేట్ వడపల్లి శ్యామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నూతన కార్మిక భవనానికి రూ.10 కోట్లు కేటాయించాలని కోరారు. కూల్చివేసిన కార్మిక భవనం స్థానంలో మళ్లీ నూతన కార్మిక భవనాన్ని నిర్మించాలని నినాదాలు చేయడం జరిగింది.

# పార్వతీదేవిగా కాజల్

మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తుంది. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు మోహన్ లాల్, శరత్ కుమార్ తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా స్టార్ బ్యూటీ కాజల్ అగర్వాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ శివుడి భార్య పార్వతి దేవిగా కనిపించబోతుంది. ''ముల్లోకాలు ఏలే తల్లి ! భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి ! శ్రీ కాళ హస్తిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక !'' అంటూ ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో పరమశివుడి పాత్రలో అక్షయ్ కుమార్ నటిస్తుండగా.. పార్వతి పాత్రలో కాజల్ నటిస్తున్నట్లు వెల్లడిరచింది.





## మణిరత్నం సినిమాకు బ్రాహ్మణి నో



టాలీవుడ్ సీనియర్ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్. బాబీ దర్శకత్వం వహిస్తుండగా.. సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న 'అన్‌స్టాపబుల్' షోకి డాకు మహారాజ్ టీం నుంచి బాబీ , వంశీ, మ్యూజిక్ డైరెక్టర్ థమన్ వచ్చి సందడి చేశారు. అయితే ఈ షోలో థమన్ అడిగిన పలు ప్రశ్నలకు బాలయ్య సమాధానమిచ్చారు. 'మీ ఇద్దరి అమ్మాయిల్లో ఎవరిని గారాబంగా పెంచారు?' అని థమన్ బాలయ్యని అడుగగా.. బాలయ్యా సమాధానమిస్తూ.. నా ఇద్దరు కూతుళ్లు బ్రాహ్మణి, తేజస్వినిలను తాను గారాబంగా పెంచానని అయితే తాను బ్రాహ్మణికి ఎక్కువగా భయపడతానని తెలిపారు. అయితే బ్రాహ్మణికి మణిరత్నం నుంచి ఒక సినిమా ఆఫర్ కూడా వచ్చిందని ఆయన తెలిపాడు. అయితే మణిరత్నం ఇచ్చిన ఆఫర్‌ని బ్రాహ్మణి రిజెక్ట్ చేసిందని చెప్పుకోచ్చారు. తనకు సినిమాలంటే అసలు ఆసక్తి లేదని అందుకే నో చెప్పిందని తెలిపాడు. అయితే నా చిన్న కూతురు తేజస్విని అయిన హీరోయిన్‌గా రాణిస్తుందని అనుకున్నాను కానీ ఆమె కేవలం అద్దంలో చూసుకుంటూ నటించేదని చెప్పుకోచ్చాడు బాలయ్య.

## ఎమర్జెన్సీ ట్రైలర్ రిలీజ్



బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ'. దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో ఇందిరాగాంధీగా కంగనా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన వాయిదా పడిరది. అయితే రీసెంట్‌గా సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో 1975 నుంచి 1977 వరకు 21 నెలల పాటు 'ఎమర్జెన్సీ' విధించిన విషయం తెలిసిందే. ఈ సమయంలో భారత ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోన్నారు. మీడియా ఎలా అణచివేయబడిరది. వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి, మిలింద్ సోమన్, శ్రేయాస్ తల్పాడే తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




## గేమ్ ఛేంజర్ విడుదల చేయొద్దు

### శంకర్‌కు ఇండియన్ `3 టీం అల్టిమేటం

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ ఇండియన్ 3. భారతీయుడుకు కొనసాగింపుగా వస్తోన్న ఈ చిత్రంలో కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. మరోవైపు శంకర్ దర్శకత్వంలో రాంచరణ్ హీరోగా నటిస్తోన్న గేమ్ ఛేంజర్ జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో గేమ్ ఛేంజర్ విడుదలపై సందిగ్ధం నెలకొంది. దీనిక్కారణం పాపులర్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్ తీసుకున్న నిర్ణయమే. ఇండియన్ 3 షూటింగ్‌ను పూర్తి చేసి విడుదల చేసే వరకు తమిళనాడులో గేమ్ ఛేంజర్‌ను విడుదల చేయొద్దని శంకర్‌కు లైకా ప్రొడక్షన్స్ అల్టిమేటమ్ జారీ చేసింది. ఈ మేరకు లైకా ప్రొడక్షన్స్ తమిళ నిర్మాత మండలిని కలిసి ఫిర్యాదు చేసింది. అయితే ఇండియన్ 3కి సంబంధించి కొన్ని పోర్షన్లతోపాటు పాట చిత్రీకరణ పెండిరగ్‌లో ఉండగా.. గేమ్ ఛేంజర్ విడుదల తర్వాత చిత్రీకరణ పూర్తి చేస్తానని శంకర్ లైకా టీంకు చెప్పినట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ విషయంపై శంకర్–లైకా ప్రొడక్షన్స్ మధ్య చర్చలు కొనసాగుతున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. ఈ నేపథ్యంలో మరి తమిళనాడులో గేమ్ ఛేంజర్ అనుకున్న సమయానికే విడుదలవుతుందా..? లేదా..? అనేది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.


### గేమ్‌ఛేంజర్ మృతుల కుటుంబాలకు పవన్‌కళ్యాణ్ ఆర్థిక సాయం

రాంచరణ్ హీరోగా నటిస్తున్న గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను రాజమండ్రిలో శనివారం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు జనసేన చీఫ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయితే ఈవెంట్ అనంతరం తిరుగు ప్రయాణంలో ఉన్న రాంచరణ్ అభిమానులు కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ (23), తోకాడ చరణ్(22) ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబ సభ్యులకు పవన్ కల్యాణ్ రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. కాకినాడ–రాజమండ్రి మధ్య ఎడిబి రోడ్డును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి శిథిలావస్థకు చేరిన ఈ రోడ్డుకు సరైన నిర్వహణ, మరమ్మతులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ రోడ్డు మరమ్మతులు చేస్తున్నారు. కాగా నిర్మాత దిల్ రాజు ఇప్పటికే ఇద్దరు అభిమానుల కుటుంబసభ్యులకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రకటించారు.

## అందువల్లే డిప్రేషన్స్‌లోకి..

**- మీనాక్షి చౌదరి**

ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న భామల్లో ఒకరు మీనాక్షి చౌదరి. ఈ బ్యూటీ గతేడాది దళపతి విజయ్‌తో ది గోట్ సినిమాలో మెరిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత లక్కీ భాస్కర్‌తో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. అయితే ది గోట్ సినిమా ఈ బ్యూటీ మాత్రం ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. త్వరలోనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా రాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకులకు హాయ్ చెప్పనుంది. ఈ సినిమా జనవరి 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన లైఫ్‌లో ఎదుర్కొన్న కష్టతరమైన విషయాన్ని ఒకటి షేర్ చేసుకుంది. విజయ్‌తో కలిసి నటించిన ది గోట్ సినిమా విడుదలయ్యాక నా నటనపై ఆన్‌లైన్‌లో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఈ ట్రోల్స్‌తో వారంపాటు నేను డిప్రెషన్‌లోకి వెళ్లేలా చేశాయంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మీనాక్షి చౌదరి మరోవైపు జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి విడుదల చేసిన వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.



# ఓయూ హాస్టల్ భవనాలను పునఃనిర్మించాలి

◆ మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణకు గుండెకాయలాంటి ఉస్మానియా యూనివర్సిటీలో శిథిలావస్థకు చేరిన హాస్టల్ భవనాలను వెంటనే పునఃనిర్మించాలని ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ సిటిజన్ స్టూడెంట్స్ యూనియన్ 'అలూమిని'సమావేశం ఏకగ్రీవకంగా తీర్మానించింది. హైదరాబాద్లోని ఎమ్మెల్యే రిక్రియేషన్ క్లబ్ లో సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సమావేశం ప్రవాస భారతీయుడు, ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, అలూమిని అధ్యక్షులు ఎం.హరినాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, ఇంటిలెక్చువల్ ఫోరం నాయకులు అనంతుల శ్యాంమోహన్, ప్రముఖ న్యాయవాది చింతకుంట్ల సూరదాస్ రెడ్డి, ప్రొఫెసర్ రమేష్ రెడ్డి, జంగంరావు గౌడ్, సీహెచ్ బాలకిషన్ రావు గౌడ్, ప్రవాస భారతీయుడు, ప్రముఖ వైద్యుడు డి.బాబురావు, డాక్టర్ విజయ్ కుమార్, ప్రభాకర్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలోని ఏ,బీ,సీ,డి,ఈ హాస్టల్ భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. వాటిని వెంటనే పునఃనిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రవాస భారతీయుడు, అలూమిని అధ్యక్షులు ఎం.హరినాథ్ ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వన్నాల కొనియాడారు. ఉస్మానియా యూనివర్సిటీలో హెరిటేజ్ భవనాలు నిర్మించాలని అలూమిని అసోసియేషన్ తీర్మానించడం అభినందనీయమని వన్నాల అన్నారు. అనంతరం ప్రవాస భారతీయుడు, ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి ఎం.హరినాథ్ ను అలూమిని సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు.

# ఏసీబీకి చిక్కిన సీఐ

■ రూ.2లక్షలు తీసుకుంటూ పట్టుబడిన జగదీష్



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూరు పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సీఐగా విధులు నిర్వహిస్తున్న జగదీష్ ను ఏసీబీ అధికారులు సోమవారం రెడ్ హాండెడ్ గా పట్టుకున్నారు. దంతాలపల్లి మండలానికి చెందిన పీడీఎస్ బియ్యం కేసులో సీఐ జగదీష్ రూ.5 లక్షలు డిమాండ్ చేశారు. రూ.4లక్షలకు డీల్ కుదుర్చుకున్నారు. ఇందులో బాధితుడు రూ.2లక్షలు చెల్లించగా, మిగతా రూ.2లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో సదరు బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. సోమవారం సదరు బాధితుడి నుంచి సీఐ రూ.2 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. సీఐ కార్యాలయంలో విచారణ చేపడుతున్న ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# తప్పులు లేకుండా వివరాల నమోదు చేయండి

● రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తప్పులు లేకుండా వివరాల నమోదు పక్కాగా జరగాలని రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. బల్దియా పరిధిలోని 29 వ డివిజన్ రామన్నపేటలో సోమవారం జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసి సర్వే నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ సర్వే నిర్వహించు క్రమంలో లబ్ధిదారులు అందించే ధ్రువ పత్రాలలో ఉన్న సమాచారాన్ని ఎలాంటి తప్పులు లేకుండా సర్వేయర్ లు నమోదు చేసేలా చూడాలన్నారు. ఇంటి ఓనర్ లబ్ధిదారు ఐతే సర్వేయర్ లు ఆప్ లో ఏవిధంగా నమోదు చేస్తున్నారని, అద్దె ఇళ్లలో ఉండి ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు నమోదు తీరును ఎండి పరిశీలించి నమోదు విధానాన్ని వారిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం హనుమకొండ ఐడీఓసీలోని మినీ సమావేశ మందిరంలో సర్వే పురోగతిపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎండి పాల్గొని ఇప్పటి వరకు బల్దియా పరిధిలో పూర్తయిన సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో డిప్యూటీ కమిషనర్ లు మాట్లాడుతూ ఇప్పటి వరకు 90శాతం సర్వే పూర్తి చేసినట్లు తెలుపగా మిగితా సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఎండి ఆదేశించారు. కొన్ని దరఖాస్తులలో వార్డు నంబర్ లు తప్పుగా నమోదు అయినట్లు గుర్తించడం జరిగిందన్నారు. వాటిని సవరించడానికి ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని కోరగా త్వరలో ఆప్షన్ ఇవ్వనున్నట్లు ఎండి గౌతమ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ సీఈ చైతన్య కుమార్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, ఆర్ఐ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర వ్యాప్తంగా 'సంవిదాన్'

### హైదరాబాద్ నుంచే శ్రీకారం

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** హైదరాబాద్ లోని కులీ కుతుబ్ షా గ్రౌండ్ లో 'సంవిదాన్' సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం సంవిదాన్ జిందాబాద్ అన్న నినిదాలతో దద్దరిల్లింది. హనుమకొండ జిల్లా పశ్చిమ నియోజకవర్గం, ముస్లిం మైనారిటీ సెల్ విభాగం నుంచి జిల్లా చైర్మన్ మీర్జ ఆజీజ్ నాయకత్వములో ముస్లిం మైనారిటీ బృందం పెద్ద సంఖ్యలో సభకు తరలి వచ్చారు. ఈ పబ్లిక్ మీటింగులో ముఖ్య అతిథిగా హాజరైన అల్ ఇండియా ముస్లిమ్ మైనారిటీ ప్రెసిడెంట్ ఇమ్రాన్ ప్రతాప్ మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగ నిర్మాత భీం రావు అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించిన హోంశాఖ మంత్రి అమిత్ షాకు సవాలు చేస్తూ అన్ని రాష్ట్రాల్లో సంవిదాన్ జిందాబాద్ అనే నినాదంతో పబ్లిక్ మీటింగ్ లకు ముహూర్తం ఖరారు చేసినట్లు ప్రకటించారు. మొదటి మీటింగ్ తెలంగాణలోని హైదరాబాద్ నుంచి మొదలు చేయడం జరిగిందన్నారు. ఈ సభలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేసినట్లు ప్రకటించారు.




# పెరిగిన రేట్లను అమలు చేయాలి

### జిల్లా కలెక్టరేట్ ఎదుట హమాలీ యూనియన్ నేతల ధర్నా

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో సివిల్ సప్లయి హమాలీ కార్మికులు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సూపరింటెండెంట్ కృష్ణ మూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కురాజు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయి హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో నిరవదిక సమ్మె చేపట్టనున్నట్లు హెచ్చరించారు. గతంలో సివిల్ సప్లయి కమిషనర్ కార్మికులతో ఒప్పుకున్న ప్రకారం జీవో అమలు చేయక పోవడం శోచనీయం అన్నారు. పెరిగిన రెట్ల జీవో అమలు చేయకపోవడం వెనుక ఉన్న మతాలబు కార్మికులకు అర్థం కావడం లేదన్నారు. ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు బత్తిని సదానందం, కూటు అధ్యక్షులు కుక్కల మల్లయ్య, మచ్చ సందీప్, గడ్డం సురేష్, కునుకుల భిక్షపతి, బోయిన సమ్మయ్య, ఆకుల సుధాకర్, బోయిని కట్టయ్య, పరకాల, హనుమకొండ సివిల్ సప్లయి హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా పడిపూజ, అన్నపూజ

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణంలోని బీరప్ప నగర్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ టీచర్స్ ప్రెసిడెంట్, ప్రభుత్వ ఉపాధ్యాయులు చింతల సురేష్ మానస గురుస్వామి ఇంట్లో సోమవారం అయ్యప్ప స్వామి పడిపూజ, అన్నపూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పూజారుల వేద మంత్రోచ్చారణల మధ్య అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు, వివిధ రకాల ఆకులతో అభిషేకం, వివిధ రకాల పూలతో పుష్పాభిషేకం చింతల సురేష్ మానస దంపతులతో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భజనల మధ్య అయ్యప్ప స్వామి వారికి కనుల పండుగకు అభిషేకం, అలంకరణ చేయడం జరిగింది. తర్వాత హరిహర సుతుడు అయ్యప్ప స్వామికి అన్నంతో, పండ్లతో పాత శివాలయం పూజారి చౌదరి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో అలంకరణ చేసి అన్నపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అటు తర్వాత 18 మెట్లలో కొలువైయున్న దేవతలను గురు స్వామి మాజేటి పూర్ణ నరసింహరావు, పాటిమీద ఆలయ ప్రధాన అర్చకులు రేణిగుంట్ల శివశర్మ



మెట్లలో కొలువై ఉన్న దేవతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పూజారులు వెన్నప్ప సంతోష్ శర్మ, పాత శివాలయం పూజారి చౌదరి శ్రీనివాస్ శర్మ, సాకేత్ శర్మ, కౌశిక్ శర్మ, సీనియర్ గురుస్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# చైనా మాంజాపై పోలీసుల కోరడా

### రూ.50వేల విలువైన మాంజా స్వాధీనం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వ నిషేధిత చైనా మాంజా విక్రయదారులపై పోలీసులు కొరడా జులిపించారు. ఏసీపీ నందిరాం నాయక్, ఎస్సై సురేశ్ తో కలిసి పతంగుల షాప్ లపై దాడులు నిర్వహించారు. శివనగర్లోని ఓ ఇంట్లో అక్రమంగా నిలువ చేసిన రూ.50 వేల విలువ కలిగిన ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను సీజ్ చేశారు. అదే విధంగా నగరంలోని కరీమబాద్ బొమ్మలగుడి ప్రాంతంలో పతంగుల దుకాణం పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలువల రాజేష్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. చైనా మాంజా అమ్మితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com